## మెడికల్ కాలేజ్ నిర్మాణంపై సమీక్ష జరిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 13, ఏప్రిల్, 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# మమ్మల్ని పర్మిషన్ అడిగింది మీరే



2లో



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ : అదొక కేంద్ర ప్రభుత్వ సంస్థ, అనుమతులు ఎలా పొందాలి, ఎవరి దగ్గర పొందాలి, అనుమతులు పొంది ఎలా పనులు చేపట్టాలో అణు,వణువునా తెలిసిన అధికారులు ఉన్నా నిర్లక్ష్యం వహించారు. పంచాయితీ అధికారులు పర్మిషన్లు తీసుకోవాలని 9 నెలల నుండి సూచిస్తున్న, మేనమేశాలు లెక్కిస్తూ చాప కింద నీరులా తమ కార్యాలను అక్రమంగా కాని చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అమలు చేస్తున్న

**కొత్తగూడెంలో కూడా అనుమతులు అడగలా**

**తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ చట్టాన్ని అపహస్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ సంస్థ**

**అనుమతులేని నిర్మాణాలకు బ్యాంక్ లోన్లు**

**కే.పి.సి కంపెనీకి భారీగా నిదులిచ్చిన ప్రముఖ బ్యాంక్లు**

**లే అవుట్ లేదు,నాళా కన్వర్షన్ కాలేదు**

**అయినా దర్జాగా అక్రమ నిర్మాణాలు**

**వ్యవసాయ బోర్ల ద్వారా నీటి వినియోగం**

# కమల్ ఫూల్ – మత్ భూల్







**గిరిజన డప్పులు, నృత్యాలతో హోరెత్తిన ఖమ్మం**

**బీజేపీదే విజయం: తాండ్ర వినోద్ రావు**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) : కమల్ ఫూల్ - మత్ భూల్" (కమలం పువ్వును మరిచిపోవద్దు) అని బీజేపీ ఎస్ టీ మోర్చా నేతలు గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు పిలుపునిచ్చారు. ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావును బంపర్ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ - కాంగ్రెస్ కు ఓటు వేస్తే వృధా అవుతుందని చెప్పారు. గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనుడు, గిరిజనుల అభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టిన మోడీ ప్రతినిధిగా వినోద్ రావుని గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మంలో ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయి గిరిజన మోర్చా సమ్మేళనానికి గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దారిపొడవునా గిరిజనుల డప్పు, నృత్యాలతో సందడి చేశారు.

2లో

# నామ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేదాం

**తెలంగాణ ప్రజల వాణి వినిపించేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే : నామ**

**గ్రామస్థాయి ఓటర్ కేంద్రీకృతంగా పనిచేయాలి : సండ్ర**



2లో

# చెత్తకు నిప్పు... పచ్చదనానికి ముప్పు



2లో

## తాండ్ర వినోదరావుకు పెరుగుతున్న ఆదరణ



2లో

# జె.వి.ఆర్ ఓ.సి నందు ఆకస్మిక తనికీలు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 12, సూర్య న్యూస్**

జెవిఆర్ ఓసి మైన్ సెక్యూరిటీ పోస్టులను ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా విధులకు హాజరవుతున్న సెక్యూరిటీ గార్డ్స్ రక్షణతో కూడిన విధులను నిర్వర్తించాలని ,తద్వారా ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడం వలన సెక్యూరిటీ చెక్ పోస్ట్ లో మంచినీటి సదుపాయం ఉండేలా చూడాలని జె.వి.ఆర్ ఓ.సి సీనియర్ ఇన్స్పెక్టర్ అజముద్దీన్ ను ఆదేశించారు. ద్విచక్ర వాహనంపై విధులకు హాజరవుతున్న సెక్యూరిటీ గార్డ్స్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ జమేదార్ దేవదానం, విజేందర్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ జోసెఫ్, సుభాని ప్రైవేట్ సెక్యూరిటీ కండె నాగరాజు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువు లోగా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎఫ్ సి.ఐ.కి తరలించాలి



**అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నిర్దేశిత గడువులోగా రైతుల నుంచి సేకరించిన ఖరీఫ్ ధాన్యం నిల్వలను మరాడించి బియ్యంని భారత ఆహార సంస్థ ఎఫ్సీఐకి తరలించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం మంగళ గూడెం గ్రామం సత్య నారాయణ సిల్కీ రైస్ మిల్, కూసుమంచి మండలం దక్షిణామూర్తి రైస్ మిల్లు, నేలకొండపల్లి మండలం సహస్ర ట్రేడర్స్, ముదిగొండ మండలం శ్రీ సత్య సాయి రైస్ మిల్ లను అదనపు కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మిల్లు యజమానులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ధాన్యము మరాదిమ్మిచి బియ్యంను భారత ఆహార సంస్థకు చేరే విధంగా మిల్లర్లు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించని మీల్లులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. మిల్లుల యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.

# టిఆర్ఎస్, కాంగ్రెస్ నుండి బీజేపీ లో చేరిన పలు కుటుంబాలు



ఖమ్మం (సూర్య బ్యూరో):వైరా నియోజక వర్గం బీజేపీ నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ నుండి 55 కుటుంబాలు బీజేపీ లో చేరాయి. నరేంద్ర మోడీ పాలన పట్ల ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. బీజేపీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ బీజేపీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ ముస్లిం లకు వ్యతిరేకమని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, కానీ ట్రిపుల్ తలాక్ వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో ముస్లిం మహిళలకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. బీజేపీ అందించే ఎన్నో సంక్షేమ పథకాల కారణంగా మహిళలు తమ స్వయం ఉపాధితో జీవించవచ్చని తెలిపారు. మూడవ సారి నరేంద్ర మోడీ 400 సీట్లలో ప్రధాని అవ్వడం తథ్యం అన్నారు. వారికి ఖమ్మం సీటు ను బహుమతిగా ఇస్తామని పార్టీలో చేరినవారు హామీ ఇచ్చారు. షేక్ నభి, బానోత్ రాము, షేక్ హలీం షేక్ మహబూబ్ సాబ్, ఎస్ కే బాబు భూక్య లక్ష్మారావు భూక్య కృష్ణ భూక్య మంగ్య ఎల్లయ్య, తదితరు కుటుంబాలు పార్టీలో చేరినారు, ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కర్యదర్శి భూక్యా శ్యామ్ సుందర్ నాయక్, నున్నా రవి, చింతనిప్పు రామారావు, కార్తీక్, నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:**
ముదిగొండ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మాచ్చావీరయ్య భవనంలో బోడ వెంకట్ అధ్యక్షతన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. చదువు ఒక్కటే స్వర రోగ నివారిణిగా తలచి ప్రతి ఒక్కరికి అక్షర జ్ఞానం అందించే క్రతువుకు దేశంలో తొలిసారి నాంది పలికిన సంస్కర్త. ప్రగతికి పురోగమనానికి చైతన్యానికి ప్రత్యేక జ్యోతిరావు పూలే సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. విద్యార్థులతో కలిసి జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పొనుకుల సుధాకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, కోసం వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది శ్రీ. మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు .వారి యొక్క జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నాము అని మాట్లాడారు




నేటితరం విద్యార్థులు యువత వారి పోరాట స్ఫూర్తితో ముందుకు నడవాలని ఈ సందర్భంగా మతోన్మాదం బిజెపి మోడీని వచ్చే ఎలక్షన్లలో ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ పాల్గొన్నారు నాయకులు షేక్ సాదిక్, పుచ్చకాయల వినయ్, బి వీరబాబు,సాయికుమార్, భరత్, మల్లారపు మహేష్, తిలక్, సాయి, షేక్ జహీర్, యాకూబ్ పాషా, నాగరాజు , కార్తీక్, నవీన్ పాల్గొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం సూర్య బ్యూరో:**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేటలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 01.00గంట వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధ్యాహ్నం 03.30గంటల నుంచి సాయంత్రం 06.00గంటల వరకు కొత్తగూడెం విద్యానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా తనిఖీలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మద్యం, డబ్బు ఇతర విలువైన వస్తు సామాగ్రి అక్రమంగా తరలించకుండా బోనకల్ మండల కేంద్రంలోని అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను స్థానిక తహశీల్దార్ పున్నం చందర్, ఎస్సై మధుబాబుల పర్యవేక్షణలో నిత్యం పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు ముమ్మరంగా చేపడుతున్నారు. ఏపీ రాష్ట్రం నుండి వచ్చే ప్రతి వాహనాన్ని పోలీసు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించి వాహనాల వివరాలను రికార్డులో నమోదు చేస్తున్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు రెవిన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. ఇప్పటివరకు ఈ అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డిఓ గుంటుపల్లి గణేష్, వైరా ఏసిపి అబ్దుల్ రెహమాన్, మధిర సీఐ డి మధు లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు విధులు నిర్వహిస్తున్నారు. పోలీసు సిబ్బంది షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహిస్తున్నారు.



ఫైల్ ఫోటో



ఫైల్ ఫోటో

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 12, సూర్య న్యూస్**

పట్టణ పరిధిలోని గౌరిగుడెం 33/11 కెవి సబ్ స్టేషన్ నరమత్తుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గౌరిగుడెం, కొత్తూరు ,రేజర్ల ,సర్వరాయ ,రాజీవ్ నగర్ ఏరియా పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ శరత్ బాబు కోరారు.

# ఖమ్మం జిల్లా బీజేపీ మాజీ మైనారిటీ అధ్యక్షులు ఇంటికి విచ్చేసిన తాండ్ర

**ఖమ్మం సూర్య ప్రతినిధి :** రంజాన్ పర్వదినం సందర్బంగా ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోదరావు స్వయంగా ఖమ్మం జిల్లా మాజీ మైనారిటీ అధ్యక్షులు షైక్ యాకుబ్ పాషా స్థానిక గోపాలపురం లో గల నివాసనికి వెళ్లి వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపటం జరిగింది . ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , శ్యామ్ రాథోడ్ , చావకిరణ్ , పి.వెంకటనారాయణ , గడీల నరేష్ లు మరియు 1 వ పట్టణ పదాధికారులు పాల్గొనటం జరిగింది .





## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్




**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 12, సూర్య న్యూస్**

మండలంలో పలు గ్రామాల్లో పర్యటించిన కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ యాతాలకుంట గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెచ్చ రాంప్రసాద్ మనుమరాలు భూవిక పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, నరకుళ్ళ అప్పారావు, తాటి మోహన్రావు ,రాంప్రసాద్, పల్లె రామకృష్ణ ,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. మండలంలోని రేజర్ల గ్రామంలో కొప్పుల రామాంజనమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## అయ్యప్ప స్వామి విష్యుదర్శన ఆహ్వానం




**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 12, సూర్య న్యూస్**

అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలను మార్చి నెల 25 తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు 21 రోజులు నిర్వహిస్తున్నారు. 2007వ సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీన స్వామివారికి అభిషేకాలు, పడిపూజ , స్థల శుద్ధి చేసి భూమి పూజ చేసిన శుభదినం. ఈ సందర్భంగా 14వ తేదీన స్వామివారి విష్యు దర్శనంతో పుట్టినరోజు ఉత్సవాలను ముగింపు కార్యక్రమం చేస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా 14వ తేదీ ఆదివారం గణపతి హెూమం, పంచామృత అభిషేకాలు, మహా పడిపూజ, స్వామి నామ సంకీర్తన భజన కార్యక్రమం, అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నారని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ దోసపాటి అమరలింగేశ్వరరావు, బొంతు శ్రీనివాసరావు, గుండు ఉమామహేశ్వరరావు, దురిసేటి శ్రీనివాసరావు, గుడిమెట్ల సోమేశ్వరరావు, ఇమ్మనేని శ్రీనివాసరావు తెలియజేశారు.

## అంబేద్కర్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆదెర్ల రాములు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 12)సింగరేణి గ్రామానికి చెందిన ఆదెర్ల రాములు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైనారు. దీనికి సంబంధించి గురువారం సింగరేణిలో జరిగిన సదస్సులో సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ ఐలయ్య చేతుల మీదిగా నియామక పత్రాన్ని అందుకున్నారు.1990లో సింగరేణి మండలంలో అంబేద్కర్ యువజన సంఘాన్ని ఏర్పాటు చేసిన వ్యవస్థాపకులలో ఆదెర్ల రాములు ఒకరు. అప్పటి నుండి దళిత,బహుజన సంఘాలతో కలిసి బడుగు బలహీన వర్గాల సమస్యలపై అనేక పోరాటాలు చేశారు.ప్రజాప్రతినిధిగా సోసైటీ డైరక్టర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులుగా పని చేసి తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారంలో చొరవ చూపారు. ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. 34 ఏండ్ల దళిత,బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి ఫలితంగా మరింత సేవలందించేందుకు తనను రాష్ట్ర కమిటీకి ఎంపిక చేశారన్నారు.తనకు అవకాశం ఇచ్చిన సంఘంరాష్ట్ర అధ్యక్షులు సీహెచ్.ఐలయ్యకు ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# సీత్లా నాయక్‌కు డాక్టరేట్ ప్రదానం

**ఖమ్మం, ఏప్రిల్ 12 ః**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, గాయుకులు హలావత్ సీత్లానాయక్‌కు ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు ఈ నెల 6న డాక్టరేట్ ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న శ్రీ శారద కల్చరల్ లైవ్ స్టూడియోలో జరిగిన కార్యక్రమంలో సముద్రాల వేణుగోపాల చారి చేతుల మీదుగా సీత్లా నాయక్‌కు డాక్టరేట్ పట్టా అందచేశారు. డాక్టరేట్‌తో పాటు కవిత, గాన, చిత్ర, పర్యావరణ రంగాల్లో సీత్లా నాయక్ చేసిన విశేష కృషిని గుర్తించి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు పివిపి అంజనీకుమారి, అధ్యక్షురాలు డాక్టర్ ఎన్.ఇందిర, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆలూరి విల్సన్ తదితరులు ప్రశంసాపత్రాన్ని అందచేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో కళా నిలయం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకుడు కె.విశ్వనాథ్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని త్యాగరాయుగానసభలో జరిగిన కార్యక్రమంలో సీత్లా నాయక్‌కు హైకోర్టు న్యాయుమూర్తులు సుధారాణి, రానిశ్, రాధారాణి చేతుల మీదుగా స్వర్ణ నంది పురస్కారం అందచేశారు. డాక్టరేట్ పొందిన సీత్లా నాయక్‌కు ఖమ్మంలోని పలు సాహితీ సంస్థలు అభినందనలు తెలిపాయి. ఖమ్మం ఖ్యాతిని ఇనుపుడింపిచేసిన సీత్లా నాయక్‌ను పలువురు కవులు, రచయితలు, గాయుకులు అభినందించారు.



# బావిలో మృతదేహం

## అనుమానస్పద స్థితిలో మృతి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వ్యవసాయ బావిలో అనుమానస్పదస్తితి లో మృతదేహం ఉంది. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన చట్టు నాగరాజు (32) అనే యువకుడు శుక్రవారం బావిలో శవమై తేలాడు.మృతుడు ఆయన స్నేహితుడు కలిసి బుధవారం మద్యం సేవించటానికి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ బావి వద్ద కు వెళ్లారు.కానీ నాగరాజు ఇంటికి వెళ్లకపోవటంతో కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితుల ను వాకాబు చేశారు. కానీ ఆచూకీ లభించలేదు. కాదా శుక్రవారం అదే భావి వద్ద శవమై కనిపించాడు. అప్పటినుంచి మృతుడు తో కలిసి తిరిగే స్నేహితుడు మాత్రం అనుమానంగా తిరుగుతున్నాడు.స్థానికుల సమాచారం మేరకు సదరు యువకుడ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.ప్రమాదంశాత్తు జరిగిందా ఇంకా ఏమైనా ఉందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## పసుమర్తి పద్మావతి జ్ఞాపకార్ధంగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసిన పసుమర్తి



కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ మహిళా సర్పంచ్ దివంగత పసుమర్తి పద్మావతి జ్ఞాపకార్ధంగా, శుక్రవారం పట్టణంలో చంద్రుపట్ల వెళ్లే రోడ్డు ప్రక్కన 5వ, రోజు కల్లూరు మట్టా యూత్ సభ్యులు వారి ఆధ్వర్యంలో అధిక ఉష్ణోగ్రత ప్రభావము వలన ప్రయాణికులకు ఆరోగ్యాలకు యేటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి చంద్రరావు తన సతీమణి, దివంగత పద్మావతి నామకార్ధముగా వారు మజ్జిగ ప్యాకెట్లను వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందముగా ఉందని పసుమర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యాకూబ్ అలీ, దేవరపల్లి వెంకటేశ్వరరావు,యాసా శ్రీకాంత్, కాంగ్రెస్ రంగ ,నోటి కృష్ణారెడ్డి బైర్ల కాంతారావు,, మేకల సాంబశివరావు, పసుపులేటి శ్రీనివాసరావు, నల్లగట్ల కిషోర్, కంభంపాటి పుల్లాచారి, రామా నరసింహారావు,లాల్ సింగ్, బి రాంబాబు నాయక్, బొల్లం ఉపేంద్ర గౌడ్ , బొడ్డు తిరుపతిరావు గౌడ్, బాల, ప్రవీణ్, జోనేబోయిన గోపాలరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కోటమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలు ముగసినవి

### ఇల్లదు(సింగరేణి)మర్చంట్స్ అసోసియేషన్ అన్నదానం..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఎప్రిల్ 12)సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ తల్లి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి.మూడు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,హెూమాలు నిర్వహించారు.యాగశాలలో పూర్ణాహుతి చేసి అనంతరం పతాక,ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు వేదపండిరతులు,ప్రకటించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదానంకు సహకరించిన ఇల్లందుకు చెందిన ఏపీఎల్ వెజిటేబుల్స్, ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్, సింగరేణి మర్చంట్స్ అసోసియేషన్ కు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సాపట్టాబి రామారావు,ఈవో కే.వేణుగోపాలచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఉత్సవాలు విజయవంతంలో కృషి చేసిన గ్రామస్తులకు అభినందలు తెలిపారు.



**సింగరేణి మర్చంట్స్ ఆధ్వర్యంలో అన్నదానం...**

కోటమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో మూడోవ రోజు ఇల్లందుకు చెందిన సింగరేణి మర్చంట్స్ ఆసోసియేషన్, ఇల్లందు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు జుగల్ కిషోర్ ఖండేల్‌వాల్, ఉపాధ్యక్షులు మురళీధర్ భూతడా, కార్యదర్శి ఆర్.జగన్నాధం సభ్యులు చందా వీరభద్రం,అభిమాన్యు సాహూ, వినోద్ లాహెూటి, సునీల్ తోత్లా, కండే రమేష్, తాటిపల్లి సుబ్బారావు,రితేష్ గోయల్ శ్యాగోయల్ యెలుగూరి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



# మాజి ఎమ్మెల్యే కుంజా బొజ్జి జీవితం నేటితరానికి ఆదర్శం

**-పదవికే వన్నెతెచ్చిన మార్క్సిస్టు నేత కుంజా బొజ్జి**

**-మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యం**

**-కుంజ బొజ్జి తృతీయ వర్ధంతి సభలో సిపిఎం వక్తల ఉద్ఘాటన**




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** – మార్క్సిస్టు విలువలకు కట్టుబడి నమ్మిన సిద్ధాంతం కోసం, ఎర్రజెండా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత నేత మాజీ ఎమ్మెల్యే కుంజ బొజ్జి జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా భద్రాచలం నియోజకవర్గ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించి ఎమ్మెల్యే పదవికే వన్నెతెచ్చిన మార్క్సిస్టు నేత కుంజా బొజ్జి అని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో గిరిజన ప్రజానీకంతో మమేకమై వారి సమస్యలపై పార్లమెంటరీ రంగంలోనూ, ప్రజా జీవితంలోనూ అనేక పోరాటాలు నిర్వహించిన ఏజెన్సీ ముద్దుబిడ్డ కుంజ బొజ్జి అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సిపిఎం పార్టీని వీడి తమ పార్టీలో చేరితే ఉన్నతమైన పదవులు, డబ్బులు ముట్ట చెబుతామని ప్రలోభ పెట్టిన వారి ప్రలోభాలకు లొంగకుండా తన మార్క్సిస్టు పార్టీ సభ్యత్వంతో మీ పదవులు డబ్బు సరితూగవని, సమాధానం చెప్పిన మహోన్నత నేత అని అన్నారు. కుంజా బొజ్జి సిపిఎం ప్రజాప్రతినిధులు ఎర్రయ్య రెడ్డి, సున్నం రాజయ్య, మిడియం బాబురావుల కృషితో భద్రాచలం అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. నియోజకవర్గంలో చెరువులు, చెక్ డాములు, రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, సాగునీరు, విద్యా, వైద్యం అన్ని రంగాలలో నిర్దిష్టమైన అభివృద్ధి సాధించిన ఘనత సిపిఎం ప్రజాప్రతినిధులదేనని గుర్తు చేశారు. భద్రాచలం గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురైందని, అభివృద్ధి కోసమే అధికార పార్టీలో చేరామని చెప్పుకునేవారు పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం పట్టణం ముంపుకు గురి కాకుండా కరకట్ట నిర్మాణం చేసి చేసి శాశ్వత పరిష్కారం చూపాలని, భద్రాచలం రామాలయం పట్టణ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని భద్రాచలం కు ఆనుకొని ఉన్న ఐదు పంచాయతీలను భద్రాచలంకు అనుసంధానం చేయాలని అందుకోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయడం ద్వారా నిబద్ధతను నిరూపించుకోవాలని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతరంగా కృషి చేస్తుందని, అందులో భాగంగా కలిసివచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఇతర శక్తులతో కలిసి రాజకీయాలకతీతంగా కృషి చేస్తామన్నారు. దేశంలో బిజెపి మతోన్మాద పోకడలను అడ్డుకోవాల్సిన బాధ్యత సిపిఎం కార్యకర్తలపై ఉందని, దేశంలో ప్రతిపక్ష పార్టీలను ఈ.డి, సి.బి.ఐ సంస్థలను ప్రయోగించి నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పూనుకుంటుందని , ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలకు పంపుతూ నిర్బంధాలను ప్రయోగిస్తుందని విమర్శించారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో చట్టబద్ధంగా లంచాలు తీసుకుంటూ దేశంలోనే అతిపెద్ద అవినీతికి బిజెపి పాల్పడిందని అన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని, భారతదేశాన్ని మతరాజ్యంగా చేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఈ ఆగడాలను అడ్డుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, కే బ్రహ్మచారి, పార్టీ సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ ముందుగా కుంజా బొజ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, ఎన్ లీలావతి, వై వెంకట రామారావు, ఐలు జిల్లా అధ్యక్షులు ఎం .వి ప్రసాద్ రావు, సీనియర్ నాయకులు ఎం భాస్కరరావు పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, కుంజా శ్రీనివాస్, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, మందా రమణయ్య, సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, ఎం ఝాన్సీ వార్డు కన్వీనర్ దేవగుప్త కనకశ్రీ, శాఖ కార్యదర్శులు కాకా రమణ ,డి రామకృష్ణ, నాగలక్ష్మి, నాయకులు బేగం, బేబి, కుటుంబ సభ్యులు మంగమ్మ, సుబ్బారావు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ని ఓడించండి - సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)– దేశం ప్రశాంతంగా ఉండాలన్న, సామ్రాజ్యవాదుల దోపిడీని అడ్డుకోవాలన్న,దేశ ప్రజలకు కనీస ప్రజాస్వామిక హక్కులు దక్కాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు బిజెపి దాని అనుబంధ సంస్థ ఆర్ఎస్ఎస్ మిత్రపక్షాలను అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. గుండాల ఎంపీపీ ముక్తి సత్యం అధ్యక్షతన శుక్రవారం రొంపేడులో జరిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాద కార్పొరేట్ సంస్థలకు దారా దత్తం చేశాడని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ తదితర నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలను కొల్లగొట్టి బడా సంస్థలను పెంచి పోషించి దేశ ప్రజల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. ప్రజాస్వామ్యవాదులను, ప్రశ్నించే గొంతులను ,చివరికి ప్రతిపక్షాలను ఈ డి ,సిబిఐ, ఎన్ఐఏ సంస్థలతో తప్పుడు కేసులు బనాయించి నిరంకుశంగా అప్రజస్వామిక పద్ధతులతో అణిచివేస్తున్నాడని ఆవేదన చెందారు .దేశమంతా కుల,మత, ప్రాంత అల్లర్లతో అతలాకుతరమవుతున్నదని, భావి భారత పౌరుల మెదల్ల లో మతోన్మాద విష బీజాలు నాటి దేశాన్ని అల్లకల్లోలం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 400 సీట్లు గెలిపిస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి పార్టీ దాని మిత్రపక్షులు నిసిగ్గుగా ప్రకటిస్తున్న విధానాలను దేశ ప్రజలు గమనించాలని కోరారు .మను ధర్మాన్ని తీసుకొచ్చి ఫ్యూడల్ పద్ధతులను తెరమీదికి తీసుకొస్తున్నాడని,నల్ల డబ్బు బయటికి తీసుకొస్తానన్న మోడీ తీసుకురాక పోగా అధికారంలోకి వచ్చాక అవినీతికి చట్టబద్ధత కల్పించి ఎలక్ట్రో బాండ్ల రూపంలో వేలకోట్లు కార్పొరేట్ సంస్థలు ,వ్యక్తుల దగ్గర నుంచి దండుకున్నారని తీవ్రంగా విమర్శించారు . ఆకలి సూచికలో భారత దేశం 120 స్థానంలో ఉందని, దరిద్రమైన పాలన అందిస్తున్న మోడీ విశ్వగురు అని గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష ,విప్లవ పార్టీలన్నీ ఫాసిస్ట్ బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మూడు జిల్లాల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, తుపాకుల నాగేశ్వరరావు,మందుల రాజేంద్రప్రసాద్, కొక్కు సారంగపాణి, కోరం సీతారాములు,జి.సక్రు,కుంజ కృష్ణ,డి.ప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, వై.ప్రకాష్, హలవత్ లింగ్య,గొగ్రపాటి రమేష్,తోడేటి నాగేశ్వరరావు,గౌని నాగేశ్వరరావు, పరిషిక రవి, బొగ్గారపు సంగయ్య, నరాటి వెంకన్న,పూనం రంగన్న, బచ్చలి సారన్న,యాసారపు వెంకన్న, వెంకటమ్మ, బత్తిని సత్యం,ఈసం కృష్ణ, షేక్ సుభాన్, వై.జానకి, శ్రీకాంత్ కన్నా, సామ పాపయ్య, పూనం భిక్షం,గణేష్,ఉమా శంకర్,పుచ్చకాయల వెంకటేశ్వర్లు,మోత్కూరి మల్లికార్జునరావు,కొండపనేని సత్యనారాయణ, జక్కుల రాంబాబు పాల్గొన్నారు.

# మహబూబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ ను గెలిపించండి

**–కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి**



భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)–భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం సమస్యలపై అవగాహన ఉన్న నాయకుడు బలరాం నాయక్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రంథాలయ మాజీ చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సేవ చేయాలనే దృఢ సంకల్పం ఆలోచన కలిగి ఉన్న నాయకుడు అని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుతూ శుక్రవారం భద్రాచలం లో సూపర్ బజార్ సెంటర్, పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ప్రజా నిర్ణయాలకు అనుగుణంగా పరిపాలన అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు అన్నెం రామిరెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకులు తుమ్మల రాణి,కట్ట కళ్యాణి, రూపా దేవి మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 14న హైదరాబాద్ లో బ్లూ మార్చ్ ను జయప్రదం చేయండి

**–మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి జోగారావు**



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్‌న్యూస్)– ఈనెల 14న డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా హైదారాబాద్‌లోని బసీర్‌బాగ్‌లో డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు యస్.సి.కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి.రవి నాయకత్వంలో జరుగు మహనీయుల జయంతుల “బ్లూ మార్చ్ (నీలి కవాతు)కు రాష్ట్రంలోని మాదిగలు,అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రధానకార్యదర్శి మోదుగు.జోగారావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణపరిధిలోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగిన మాదిగల ముఖ్యకార్యకర్తల సమావేశంలో జోగారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలు, డా.పిడమర్తి.రవికి కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం కేటాయించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దెల.రవి, వేల్పుల.భాస్కర్, నరేష్, రాకేష్, రవికుమార్, జగన్, సురేష్, మల్లయ్య, వెంకటి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులు అందజేసిన చైర్మన్

చంద్రుగొండ, సూర్య(మేజర్‌న్యూస్) –మండల పరిధిలోని గానుగపాడు సహకార సంఘం సొసైటీ కార్యాలయంలో శుక్రవారం రైతు కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులను గానుగపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు అందజేశారు. ఇటీవల సహకార సంఘం లో రైతు రుణాలను తీసుకున్న ఏడుగురు రైతులు ఇటీవల పలు కారణాలవల్ల మృతి చెందారు. ఒక్కొక్క రైతుకు రూ 50వేల చొప్పున మంజూరైన ఇన్సూరెన్స్ చెక్కులను వారి కుటుంబ సభ్యులైన కుక్కల సుజాత, ఎస్కే ఫాతిమూన్, అజ్మీరా రామి, కందికొండ అప్పమ్మ, మూడ్ నంద, కుక్కల మల్లేశ్వరి, కునుసోత్ లిఖితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రెటరీ (సీఈఓ)లంక నరసింహారావు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



# సిఐటీయూ తో రిలయన్స్ మాల్ ప్రతినిధుల చర్చలు సఫలం

**-సోమవారం నుండి హమాలిలను పనుల్లోకి తీసుకోవడానికి అంగీకారం.**
**- సహకరించిన రాజకీయ పార్టీలకు,కార్మిక సంఘాలకు ధన్యవాదాలు**
**-కార్మికుల ఐక్య పోరాట విజయం**
**-సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్,**





పాల్వంచ,సూర్య(మేజర్న్యూస్)-భద్రాచలం రోడ్ హమాలీ యూనియన్, సిఐటీయూ తో రిలయన్స్ మాల్ ప్రతినిధుల చర్చలు సఫలమయ్యాని సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజె.రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పాల్వంచలో ఉన్న రిలయన్స్ మాల్లో స్థానిక హమాలీ లకే పని ఇవ్వాలని కోరుతూ దశల వారి జరిగిన పోరాటం ఫలితంగా రిలయన్స్ ప్రతినిధులు సిఐటీయూ నాయకత్వం తో శుక్రవారం పాల్వంచలో చర్చలు జరిగాయని తెలిపారు.ఈ చర్చల్లో సోమవారం నుండి స్థానిక హమాలీ లకు పనిని ఇస్తున్నామని ఒప్పందం కుదిరిందని,ఈ ఒప్పందం కోసం జరిగిన పోరాటం లో సహకరించిన రాజకీయ పార్టీలకు,కార్మిక సంఘాలకు ధన్యావాదాలు తెలియ జేశారు.కార్మికుల ఐక్య పోరాటానికి దక్కిన విజయమని అన్నారు.2019 సంవత్సరం నుండి రిలయన్స్ సంస్థ పాల్వంచలో వ్యాపార,వాణిజ్య కార్యకలాపాలు నిర్వ్హహిస్తున్నదని,అతి పెద్ద కార్పొరేట్ కంపని పాల్వంచలో వచ్చిన తర్వాత స్థానిక వ్యాపారాలు 30 నుండి 40% పడిపోయాయని,దీనితో స్థానిక హామాలిలకు ఉపాధి కోల్పోయారని అన్నారు. స్థానిక హమాళీలకే పని ఇవ్వాలని అక్టోబర్ నెల నుండి దశల వారీగా ఆందోళనలు నిర్వహించమన్నారు. సుదీర్ఘమైన పోరాటంలో పాల్వంచలోని సిఐటీయూ హమాలీ ల పోరాటానికి ఏఐటీయూసి ,ఐఎన్టీయూసి లు,రాజకీయ పార్టీలుగా కాంగ్రెస్, సిపిఎం ,సిపిఐ ,ఎంఎల్ పార్టీలు,ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఐద్వా, ఆవాజ్, పట్నం,రిటైర్డు పెన్షనర్స్ అసోసియేషన్ లు కూడా ప్రత్యక్ష పోరాటం లో పాల్గొన్నారన్నారు. ఇది యాజమాన్యం పై తీవ్ర ఒత్తిడి కి గురి చేసిందని అన్నారు.భవిష్యత్ లో ఏ కార్పొరేట్ సంస్థ ఏ వ్యాపారం చేయడానికి వచ్చినా,స్తానికులకు పని కల్పించకుండా వారి ఉపాధి కి నష్టం చేస్తే తప్పకుండా అందరి సహకారం తీసుకుంటామన్నారు. రిలయన్స్ మాల్ ఆవరణ లో జరిగిన చర్చల్లో సౌత్ ఇండియా రిలయన్స్ మాల్స్ ఇన్చార్జి వేణు గోపాల్ రెడ్డి, తెలంగాణా రాష్ట్ర రిలయన్స్ స్టోర్స్ కంప్లైంట్స్ ఇంఛార్జి కిరణ్ కుమార్, క్లస్టర్ ఇంఛార్జి సూర్యనారాయణ, యం. వి.అప్పారావు, దొడ్డ రవి కుమార్,సహాయ కార్యదర్శి కె.సత్య, హమాలీ యూనియన్ నాయకులు గట్టయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందుకు ఫోర్ లైన్ రహదారిని నిర్మించాలి

**-మంత్రి తుమ్మలను కోరిన సీనియర్ నాయకులు పేరయ్య.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఖమ్మం నుండి లలితా పురం వరకు సింగరేణి సౌజన్యంతో నాలుగు లైన్ల రహదారిని నిర్మించాలని సీనియర్ నాయకులు కనగాల పేరయ్య కోరారు. శుక్రవారం కనగాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈక్రమంలో తుమ్మలను శాలువాతో సత్కరించారు.అనంతరం వారు కోయ చిలక నుండి బూడిదంపాడు వరకు నాలుగు లైన్ల రహదారి కోసం రూ 36 కోట్లను కేటాయించి పనులు ప్రారంభించిన సందర్భంలో అక్కడి నుండి లలితాపురం వరకు సైతం నాలుగు లైన్ల రహదారిని నిర్మించాలని తుమ్మలను కోరారు. దక్షిణ భారతదేశంలోనే నల్ల బంగారానికి పుట్టినిల్లు అయిన ఇల్లందు అభివృద్ధి కోసం సింగరేణి సౌజన్యంతో నాలుగు లైన్ల రహదారిని నిర్మించి ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గౌరుశెట్టి సత్యనారాయణ, ప్రభునాథ్,మల్లూరు శ్రీనివాస్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో నిజాయితీగల అభ్యర్థికి ఓటెయ్యండి.

**- కాపు కులస్తులకు దాసరి రాము విజ్ఞప్తి.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు నియోజకవర్గ కాపు కుల బంధువులందరూ ఐక్యంగా ఒక్క మాట గా పార్లమెంటు ఎన్నికలలో నిజాయితీ గల అభ్యర్థికి ఓటేయాలని, డబ్బులు తీసుకోవద్దని దక్షిణ భారతదేశ (ఐదు రాష్ట్రాల) కాపు జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు దాసరి రాము కాపు కులస్తులకు విజ్ఞప్తి చేశారు. గుంటూరు నుండి గుండాలకు వెళ్లేందుకు ఇల్లందు రహదారి మార్గంలో మున్నూరు కాపు పట్టణ అధ్యక్షులు పింగళి నరేష్ నాయుడు ను అదే మార్గంలో గల జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు కాపు కుల బాంధవులు దిండిగల రాజేందర్ ను శుక్రవారందాసరి రాము బృందం కలుసుకొనిమాట్లాడారు. కాపు కుల బాంధవులు అందరూ ఐక్యంగా పార్టీలకు అతీతంగా పార్లమెంటు అభ్యర్థులలో నిజాయితీ గల అభ్యర్థికి ఒక్క మాటగా ఓటు వేసే విధంగా నిర్ణయించుకోవాలని దాసరి రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నాసరయ్య, అన్నం వీరా ప్రసాదరావు, గండు సాయి బాబా, కమటం శివ,పివి కృష్ణారావు,పగడాల చందు, మాజీ కౌన్సిలర్ ఎలమందల వాసు,దాస్యం సురేంద్రబాబు,దొడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**

భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) -తెలంగాణలో మొట్టమొదటిగా మహబూబాద్ పార్లమెంటు సీటు గులాబీ పార్టీ అభ్యర్థి మాలోతు కవిత విజయం సాధిస్తుందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆశాభవం వ్యక్తం చేశారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం దుమ్ముగూడెం మండల కేంద్రం గంగోలు గ్రామంలో శుక్రవారం జరిగినది. ఈ సమావేశమునకు మహబూబాద్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోతు కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు, టిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చిందని, వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని ప్రజల్ని మభ్యపెట్టి అధికారం చేపట్టినంక ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల ఊసే ఎత్తడం లేదని మాయ మాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.తెల్లం వెంకట్రావు గులాబీ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా విజయం సాధించి గులాబీ పార్టీకి పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను గెలిపించిన ప్రజలను మోసం చేసిన ద్రోహి అని అన్నారు.ఏది ఏమైనా త్వరలో జరగనున్న మహబూబాబాద్ పార్లమెంటు సాధారణ ఎన్నికల్లో గులాబీ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నఎంపీ కవిత గెలుపుకై పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.ఎంపీ మాలోత్ కవిత గెలుపుతో గులాబీ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో కి వెళ్లి గులాబీ పార్టీకి ద్రోహం చేసిన వారికి తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే ఎంపీ ఎన్నికలు అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని మన సత్తా చాటుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నాలుగు నెలల్లోనే ప్రజలు చిదరించుకుంటున్నారని, గ్రామాల్లోకి కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి వస్తే ఎండిపోయిన పంటలు ఎండిపోయిన కాలువలు చెరువులు చూపించి నాయకులను నిలదీయాలని,అవ్వ ,తాతలకు ఇస్తానన్న నాలుగు వేలు పింఛన్ ఏమైందని,18 సంవత్సరాలు దాటిన ఆడపిల్లలకు ఇస్తామన్న రూ 2500 లు ఎటుపోయినయని, ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలం,రైతు బీమా రైతు భరోసా ఏమైందని రైతన్న రైతులు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ నిలదీయాలని అన్నారు.కాంగ్రెస్ నాయకులకు ప్రజలు వేయాల్సిన ప్రశ్నలు ఊరురా బీఆర్ఎస్ కార్యకర్త ప్రచారం చేయాలని మాలోత్ కవిత గెలుపు ద్వారానే తెలంగాణ అస్తిత్వం తెలంగాణ బలం తెలంగాణ గళం పార్లమెంటులో వినపడుతుందని,రాష్ట్రంలో ముందుగా గెలవబోయే సీటు మహబూబాద్ పార్లమెంటు స్థానం గులాబ్ పార్టీ కైవాసం చేసుకోబోతుందని జోస్యం చెప్పారు.సర్వేలన్నీ బిఆర్ఎస్ కి అనుకూలంగా ఉన్నాయనికార్యకర్తలు అధైర్య పడవద్దు.భద్రాద్రి రాముని ఆశీస్సులతో గెలిచేది మాలోత్ కవిత అని పార్టీ శ్రేణులకు ధైర్యాన్ని నింపారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్, టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం సమన్వయం కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, తాంద్ర వెంకటరమణారావు, అకోజు సునీల్ కుమార్, సాగిని శ్రీనివాసరాజు, దొడ్డి తాతారావు, చర్ల,దుమ్మ గూడెం అధ్యక్షులు సోయం రాజారావు, అన్నెం సత్యనారాయణమూర్తి(సత్యాలు), మానే రామకృష్ణ, దుమ్ముగూడెం లక్ష్మి, లంక రాజు ,కనితి రాముడు , తదితరులు పాల్గొన్నారు



# శ్రీరామనవమికి వచ్చే భక్తులకు అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించాలి

**-భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్..**

**-శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం దేవస్థానం మిథుల స్టేడియంలో ఈనెల 17 న శ్రీరామనవమి, 18 న జరగనున్నపట్టాభిషేకం, స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలపై భద్రాచలం ఐ టి డి ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ అధికారులతో సమీక్షించారు. పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అయన అన్నారు. శుక్రవారం ఐటీడీఏ క్యాంప్ ఆఫీసు నుండి టెలికాన్ఫిరెన్స్ ద్వారా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ%శీ%, పట్టాభిషేకమునకు తీసుకోవలసిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాములోరి పెళ్లి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా తగినన్ని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.అలాగే మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని, మెడికల్ క్యాంపులలో నియమించబడ్డ సిబ్బంది ఫోన్ నెంబర్లు వారి లొకేషన్లు సంబంధిత డిఎంహెచ్ ఓ దగ్గర ఉంచుకోవాలని, అలాగే సిబ్బంది పేర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు. విధులకు కేటాయించిన సిబ్బందికి డ్యూటీ పాసులు అందజేయాలని తెలిపారు.అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారి కళ్యాణ మహోత్సవములకు రానున్న మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో వసతులు సమకూర్చాలని , పాలిచ్చే చంటి బిడ్డల తల్లులకు ప్రత్యేకంగా వైద్యం కొరకు రెండు సెంటర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. భద్రాచలం పట్టణం లోని వీధులు, వార్డులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా సంబంధిత ఈవో గ్రామపంచాయతీ వార్డుల వారీగా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు వారికి అవసరమైన సమాచారం అందించడానికి సమాచార కేంద్రాలు ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసి మైక్ ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉండాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కు ఆదేశించారు. వేసవికాలం నడుస్తున్నందున కళ్యాణము , పట్టాభిషేకానికి వచ్చే భక్తులకు మిషన్ భగీరథ ద్వారా లక్ష వాటర్ ప్యాకెట్లు , మజ్జిగ ప్యాకెట్లు , జనసంచారం ఎక్కువ ఉన్నచోట వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు సరఫరా చేయాలని, మంచినీటి సరఫరా కొరకు 30 సెంటర్లు ఏర్పాటు చేసి అక్కడ ప్రతి సెంటర్ కు ఉదయం సాయంత్రం రెండు షిఫ్టుల వారీగా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని మిషన్ భగీరథ ఈ ఈకి ఆదేశించారు. కళ్యాణం పట్టాభిషేకమునకు విచ్చేయుచున్న విఐపి లకు ఐటిసి ద్వారా మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ పాకెట్లు అలాగే ప్రెస్ వారికి భోజన సౌకర్యం కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఐటీసీ వారికి ఆదేశించారు. ఈఈ ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు ప్రస్తుతం 100 టాయిలెట్లు మాత్రమే ఉన్నాయని, అదనంగా తాత్కాలికంగా 150 టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పర్ణశాలలో 10 మరుగుదొడ్లు 10 బాత్రూంలు ఉన్నాయని, అదనంగా 05 బాత్రూములు, పది మరుగుదొడ్లు తాత్కాలికంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదిలా స్టేడియంలో జరుగుతున్న కళ్యాణం ఏర్పాట్లపర్యవేక్షణ లో అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి కి ఆదేశించారు.అధికారులు , సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక బాధ్యత తీసుకొని వారికి అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించి కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, డిఎంహెచ్ఓ శిరీష, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ తిరుమలేష్, డి డబ్ల్యూ ఓ విజేత, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షరిపోద్దిన్ ,గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల ప్రధాన ఎజెండా

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- సిపిఐలో చేరిన కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిలర్లు,తాజామాజి సర్పంచ్
- పలుపార్టీల నుంచి చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారకోసం అనునిత్యం శ్రమించడమే కమ్యూనిస్టు పార్టీ తరుపున గెలిచిన ప్రజాప్రతినిధుల ప్రధాన ఎజెండాగా ఉంటుందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు.శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగరిభవన్‌లో జరిగిన కొత్తగూడెం నియోజకవర్గ స్థాయి జనరల్‌బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిదిగా హాజరై మాట్లాడారు. కార్మికులు, కర్షకులు, శ్రమైక జీవుల కోసమే సిపిఐ పార్టీ ఆవిర్భవించిందన్నారు. ప్రజలను, ప్రజలకోసం పనిచేసే కమ్యూనిస్టు కార్యకర్తలను ఎల్లవేలా కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. రాబోయే పార్లమెంట్లు ఎన్నికల్లో ప్రజలను అప్రమత్తం చేయాల్సిన భాధ్యత కమ్యూనిస్టులపై ఉందని, తెలంగాణలో కార్పోరేట్‌కు ఊడిగంచేస్తూ, ప్రజలమధ్య కుల, ప్రాతీయ చిచ్చుపెడుతున్న బిజెపిని దేశం పొలిమేరలవరకు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ క్రమంలో కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు, ఫోర్ ఇంక్లెన్ గ్రామపంచాయతీ తాజా మాజీ సర్పంచి, పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు. వీరికి కూనంనేని సిపిఐ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించి ప్రాథమిక సభ్యత్వాన్ని అందజేశారు. పార్టీలో చేరిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు సేవలందించాలని, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. సిపిఐలో చేరిన వారిలో కౌన్సిలర్లు మాచర్ల రాజకుమారి, బోయిన విజయ్‌కుమార్, పి.సత్యనారాయణచారి, నేరెళ్ల సమైక్య, మాజీ సర్బంచ్ కాళీవిశ్వనాద్, పలుపార్టీల నాయకులు, కార్యకర్తలు మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బొతు బాబూరావు, బొక్క శ్రీనివాస్, కర్రై వాసు, రామంచి శ్రీనివాస్, మి, కుమార్, మద్దిపాక సుధాకర్, భూక్య లాలు, ఎండి.సుబాని తదితరులు ఉన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్‌కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసావు, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, కంచర్ల జమలయ్య, వి.మల్లికార్జున్‌రావు, జి.వీరస్వామి, మునిగడప ర్లు, భూక్య శ్రీనివాస్, జక్కుల రాములు, నాయకులు ఎస్.వెంకటేశ్వర్‌రావు, నూనావత్ గోవిందు,జర్పుల ఉపేందర్, ధనలక్ష్మి, కిరణ్స్ మూడు గణేష్, తోట రాజు తదితరులు పాల్గొన్నారు.



# శివనామ స్మరణతో హోరెత్తిన ఆలయ ప్రాంగణం

**-ఉమామహేశ్వర స్వామి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం**






గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని పడుగోనిగూడెం గ్రామంలో శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం హోరెత్తింది. ఉమామహేశ్వర స్వామి ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం గత మూడు రోజులుగా వైభవంగా కొనసాగింది. గాడెపల్లి లోకేశ్వరావు, స్వర్గీయ విజయకుమారి, గంగాధర్–శ్రీరోహిణిల ధర్మకర్తల సారధ్యంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధినామ సంవత్సర చైత్ర శు చతుర్థి తిథి శుక్రవారం ఉ 9–18 నిమిషాలకు రోహిణి నక్షత్రయుక్త వృషభ లగ్న పుష్కరాంశమునందు శ్రీ ఉమామా హేశ్వర ఆలయ జీవధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. వేదపండితుల మంత్రోచ్చారణతో భక్తుల కోలాహలంతో అంతా ఆధ్యాత్మికం. భక్తులు భక్తి పారవశ్యంలో మునిగి పోయారు. బుధవారం నూతనంగా నిర్మించిన దేవాలయమునకు, యాగశాలకు మంగళ వాయిద్యాలతో మంగళ తోరణాలు కట్టారు. గణపతి పూజ, పుణ్యాహవచనము, పంచగవ్య ప్రాశన, దీక్షాధారణ, ఋత్విక్ వరుణ, యాగశాల ప్రవేశం, శాలనంస్కారం, అఖండ దీవస్థాపన, బింబగ్రహణము, వాస్తుపూజ, వాస్తు హోమం, మతంసంగ్రహణము ఆధ్యాద్మిక కార్యక్రమాలు నిర్వహించారు. క్షేత్రపాలక యోగిని నవగ్రహ, ఆవాహనాది పూజలు నిర్వహించారు. భక్తులతో విగ్రహాలమీద నీరు పోయించిన అనంతరం నీరాజన మంత్ర పుష్పములు వేసి తీర్థప్రసాదములు అందజేసారు. గురువారం సుప్రభాత సేవతో ప్రారంభమైన దేవతలకు పూజలు నిర్వహించి నిత్య హోమాలు మహన్యాసపూర్వక రుద్రాభిశేఖం కన్నుల పండగగా నిర్వహించారు. అనంతరం దేవతా విగ్రహాలపై భక్తులతో ఆవుపాలు, పంచామృతాలు, వడ్లు, బియ్యం పోయించారు. నీరాజన మంత్రపుష్పములు, చతుర్వేద స్వస్తి అనంతరం స్వామివారికి తీర్థప్రసాదాలు అందజేసారు. శుక్రవారం వేకువజామునే సుప్రభాతసేవతో ప్రారంభమై ఆవాహిత దేవతాపూజలు, గణపతిపూజ, పున్యాహవచనము, గర్తన్యాస, ధాతున్యాస, భీజన్యాసకార్యక్రమాలు నిర్వహించారు. యంత్ర ప్రతిష్ట అనంతరం శ్రీ ఉమామహేశ్వర ఆలయ జీవధ్వజ శిఖర పరివార దేవతా ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు. భక్తులు తమ మొక్కులు చెల్లించుకొని ఆ భగవంతుడి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేదపండితులు కేతముక్కుల ప్రవీణ్ కుమార్ శర్మ, రామకృష్ణ శర్మ, సనత్కుమార్స్వామి, ఆలయ అర్చకులు కె నాగయ్య, ఎం ఈవో కృష్ణయ్య, గ్రామ పెద్దలు ఊకె బాబుగారు, పెండెకట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో "ఆపరేషన్ చేయూత"

**-నిషేధిత సిపిఐ మావోయిస్ట్ దళ సభ్యుల కుటుంబాలకు కౌన్సిలింగ్**
**-లొంగిపోయి ప్రభుత్వం నుంచి అందే ప్రతిఫలాలను పొందండి**
**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**
**-నలుగురు మావోయిస్టు దళ సభ్యుల లొంగుబాటు**









**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో చర్ల పోలీస్ స్టేషన్లో నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాలలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆధ్వర్యంలో "ఆపరేషన్ చేయూత" ద్వారా కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిషేధిత సీపిఐ మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అమాయక ప్రజలను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని తమ ఉనికి కోసం,స్వార్థ ప్రయోజనాల కోసం వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను అడ్డుకొని అభివృద్ధి నిరోధకులుగా మావోయిస్టులు వ్యవహరిస్తున్నారన్నారు. చిన్న చిన్న సమస్యలు,కారణాల వలన కుటుంబాలను వదిలేసి తెలిసీ తెలియక మావోయిస్టు పార్టీలోకి వెళ్లి చాలామంది అమాయకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. వారందరూ తిరిగి జనజీవన స్రవంతిలో కలవడానికి పోలీసు వారు వారి కుటుంబ సభ్యులకు ఈ కార్యక్రమం ద్వారా అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా నుండి నిషేధిత సిపిఐ పార్టీలో పనిచేస్తున్న దళ సభ్యులంతా లొంగిపోయి ప్రభుత్వం నుంచి వారికి అందే అన్ని రకాల ప్రతిఫలాలను పొందవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

–ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి స్పందించి నలుగురు దళ సభ్యుల లొంగుబాటుచర్ల మండలం బూరుగుపాడుకి చెందిన వంజం దేవా, కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన కాంపెల్లి రాజ్ కుమార్ఏరంజిత్, చతిస్గడ్ సుకుమా జిల్లాకు, జేగురుగొండ మండలం తిమ్మాపూర్ కు చెందిన సోడి గంగాఏఅశోక్.సుకుమా జిల్లా దోకుపాడు గ్రామానికి చెందిన కల్మ దేవే లు నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక,మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల వేధింపులు తట్టుకోలేక శుక్రవారం పోలీసులు ఎదుట లొంగిపోవడం జరిగిందని తెలిపారు.

**–గతంలో లొంగిపోయిన మావోయిస్టు దళ సభ్యులకు రివార్డుల అందజేత**

ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన దళసభ్యులైన మడివి కృష్ణ, ఎర్రం పాడు గ్రామం, చర్ల మండలం రూ 04లక్షలు, పూణేం ఆడమయ్య,అడవి రామవరం గ్రామం గుండాల మండలం రూ 1లక్ష ,వెట్టి బీమా,పెంటపాడు గ్రామం,చింతగుప్ప, సుకుమా జిల్లానకు రూ 12లక్ష నగదును జిల్లా ఎస్పీ చెక్కుల రూపంలో అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిషేధిత మావోయిస్టు పార్టీ అజ్ఞాత దళాల్లో పనిచేస్తున్న వారి కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందజేశారు.

**–చర్ల పోలీస్ స్టేషన్లో కమాండ్ కంట్రోల్ ను ప్రారభించిన జిల్లా ఎస్పీ**

మేము సైతం కార్యక్రమంలో భాగంగా చర్ల మండలంలోని వ్యాపారస్తులు, ప్రజలు స్వచ్ఛందంగా తమ తమ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేందుకు గాను సుమారుగా చర్ల పోలీసు వారికి రూ. 9,లక్షల 50వేలు అందజేశారు. నేరాల నియంత్రణ కొరకు చర్ల మండలంలో మొత్తం 54 సీసి కెమెరాలను ఏర్పాటు చేసి చర్ల పోలీస్ స్టేషన్లో వీటికి సంబంధించిన కమాండ్ కంట్రోల్ను ఏర్పాటు చేయడమైనది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా ఈ కమాన్ కంట్రోల్ ను ప్రారభించారు. నేరాల నియంత్రణలో భాగంగా తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంలో పాత్ర వహించిన చర్ల మండల వ్యాపారస్తులకు,ప్రజలకు ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్,సి ఆర్ పి ఎఫ్ 51బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సునీల్ కుమార్,141బెటాలియన్ సి ఆర్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజు వర్మ, దుమ్ముగూడెం సీఐ అశోక్ , ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,రమేష్, అశోక్ రెడ్డి,ముత్యం రమేష్ , ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ ని గెలిపించండి



**–బీజేపీ డిజిటల్ ప్రచారం**

అశ్వాపురం,సూర్య(మేజర్ న్యూస్)– మండలంలోని కొమ్ముగూడెం, ఆనందపురం, భీమవరం, రామవరం, తుమ్మలచెరువు, సీతారాంపురం, గొంది గూడెం, మావిలవాయి, మొండికుంట, అశ్వాపురం గ్రామాలలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ డిజిటల్ ప్రచార రథం గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వం ప్రవేశం పెట్టినటువంటి పథకాలను వివరిస్తూ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ ని గెలిపించాలని కోరుతూ ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో పినపాక బిజెపి గత ఎమ్మెల్యే అభ్యర్థి పోడియం బాలరాజు, అశ్వాపురం మండల ఇంచార్జ్ కల్లూరి రామారావు , బిజెపి సోషల్ మీడియా సుధాకర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ యువమోర్చా నియోజకవర్గం కన్వీనర్, కల్లూరి నరసింహారావు బిజెపి మండల కార్యదర్శి కోలా భాస్కర్, మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి సారయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పాల్వంచ మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలుగా నందిగం వెంకటరమణ



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయంలో పాల్వంచ పట్టణ కమిటీని పూర్తి స్థాయిలో నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవి రంగా కిరణ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణం తెలంగాణ నగర్ కు చెందిన నందిగం వెంకటరమణ ను పాల్వంచ పట్టణ మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వెంకరమణ మాట్లాడుతు తన పై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవీ బాధ్యత ఇచ్చిన పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్ ,జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి రావేందర్ , బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ,బీజేపీ జిల్లా కార్యదర్శి నిర్మల , కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు శ్రీధర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాదారపు లక్ష్మణ్,బత్తుల వెంకటేశ్వర్లు,నాగలక్ష్మి,మంగ,తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల పాఠశాలకు కూలర్ వితరణ



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– పట్టణపరిధిలోని కాంటాక్ట్స్ కాలనీలో ఉన్న దివ్యాంగుల పాఠశాలకు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, నారాయణ ఎలక్ట్రికల్స్ మనోజ్ కుమార్ సహకారంతో రూ 20 వేల విలువ గల పెద్ద కూలర్ ని అందజేసారు. ఈ సందర్భంగా వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఇంతమంది దివ్యాంగులకు కడుపునిండా భోజనం పెట్టి శుభ్రంగా వారిని ఉంచి విద్యాబుద్ధులు నేర్పించి వారికి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించటం మామూలు విషయం కాదన్నారు. 40 మంది పైగా చెవిటి, మూగ, కుంటి, గుడ్డి, విద్యార్థులకు చదువు చెప్పి సేవ చేస్తున్న యాజమాన్యం ప్రిన్సిపాల్ ను అభినందించారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తమకు తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్, మాలే రాజేష్, అయిత కేశవ్, ఆదర్శ మహిళ సేవా సంస్థ అధ్యక్షురాలు కంచర్ల విమల, దివ్యాంగుల విద్యార్థులు, ఆదర్శ మహిళా సంఘం అధ్యక్షురాలు కంచర్ల విమల పాల్గొన్నారు.

## వైవాహిక జీవితం ఎంతో పవిత్రమైనది

**–డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– వైవాహిక జీవితం ఎంతో పవిత్రమైనదాని, వృధ్యాప్యంలో ఒకరి అవసరం మరొకరికి ఉంటుందని డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీ సీయోను ప్రార్ధన మందిరం సంఘ పెద్ద దారా ఖాసీం సతీమణి ఆలిసమ్మ దంపతుల షష్టిపూర్తి మహోత్సవంలో కొత్వాల పాల్గొన్ని దంపతులను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వైవాహిక జీవితంలో పొరపొచ్చలుంటే ఆటంకాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దారా చిరంజీవి, పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, పాబోలు నాగేశ్వరరావు, వజ్జల రాము, గందు భరత్, ఉండేటి శాంతివర్ధన్, బట్టల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్‌కు అంతరాయం..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
చింతకాని మండలంలోని 33 కెవి కొణిజర్ల లైన్ మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరా ను నిలిపివేస్తున్నట్లు ఏ డి ఈ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మరమత్తుల,విద్యుత్ లైన్లతీగలకుఅడ్డు వచ్చిన చెట్ల కొమ్మలను తొలిగిస్తుందున సరప నిలిపివేస్తున్నారని తెలిపారు. పెద్దగోపతి సబ్ స్టేషన్ ,కొణిజర్ల,కొదుమూరు తోపాటు చింతకాని ఉపకేంద్రాల పరిధిలో గ్రామాలకు సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# వెంకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన పసుమర్తి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (12) :**
కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ లో గల యన్ ఎస్ పీ కాలనీలో నివాసము ఉంటున్న ఓర్సు వెంకయ్య ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే. అందులో భాగంగా, శుక్రవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు వారి నివాస గృహానికి వెళ్లి వెంకయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యాసా శ్రీ కాంత్, మేకల సాంబశివరావు,నోటి కృష్ణారెడ్డి, నల్లగట్ల కిషోర్, బొల్లం ఉపేంద్ర, జి ప్రవీణ్ గౌడ్, బొడ్డు తిరుపతిరావు, బిక్స్ కంపెనీ జయరాజు,పసుమర్తి అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపాల కుంటలో గుండె పోటుతో మహిళ మృతి

## -నివాళులు అర్పించిన పసుమర్తి :

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (12) :**



పట్టణంలో గోపాలకుంటకు చెందిన గుమ్మా కృష్ణమ్మ ఈ రోజు తెల్లవారు జామున గుండె పోటు తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి చంద్రరావు ఆమె గృహానికి వెళ్లి, ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొప్పన శ్రీనాథ్,కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొమ్మినేనికి (85) నివాళులు అర్పించిన మంత్రి తుమ్మల, పసుమర్తి :



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్ (12) :**
మండల పరిధి చంద్రుపట్ల గ్రామానికి చెందిన సీనియర్ టి డీ పీ నాయకులు,రైతు కొమ్మినేని లక్ష్మీనారాయణ (85) శుక్రవారం తన నివాస గృహం చంద్రుపట్ల గ్రామంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చరావాని ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పసుమర్తి చంద్రరావు,తుమ్మల , పసుమర్తి అనుచరులు వారి గృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ప్రముఖులు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లక్కినేని కృష్ణ, పసుమర్తి చంద్రరావు, పోట్రు సత్యం , దిరిశాల నరసింహారావు, దేవరపల్లి వెంకటేశ్వరరావు, తాళ్ళ వెంకటేశ్వర్లు, బైర్ల కాంతారావు , ఉబ్బన బాబూరావు, తుమ్మల అనుచరులు, టీ డీ పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పొరేట్ వ్యవసాయానికి వ్యతిరేకంగా పోరాడాలి..నున్నా



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్ )...**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ వ్యవసాయ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని తనికెళ్ళ గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా రైతు సంఘం జెండాను నున్నా చేతులమీదగా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగ నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులే దేశానికి ఎన్నుముకని రైతు లేకపోతే దేశమే అభివృద్ధి ఆగిపోతుందని రైతులు ఎంతో కష్టపడి ఎన్నో పంటలు పండించి మన దేశాన్ని కి కావలసినటువంటి ఆహార ధాన్యాలు, నిత్యవసర సరుకులలో ప్రధానంగా రైతుల శ్రమ ఉంది అన్నారు.కేంద్రప్రభుత్వం అనుసరి%శీ%చిన రైతు వ్యతిరేక విధానాలవల్ల,కార్పొరేట్ శక్తులనుగుణంగా తీసుకున్న నల్లచట్టలవల్ల గత పది సంవత్సరాలుగా రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డ విషయాన్ని గుర్తు చేస్తూ వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించిన కేంద్రప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతుల అమ్యాకత్వాన్ని సొమ్ముచేసుకుంటు నకిలీ విత్తనాల,నకిలీ పురుగుమం దులు అంతకట్టడం ద్వారా మోసపోతున్నారని వాటిని నియంత్రణ చేయటంలో రెండు ప్రభుత్వాలు విఫలమైందన్నారు.సాగుచేసిన పంటలు అనుకున్న రీతిలో దిగుబడిరాక ,గిట్టుబాటు ధర లేక బ్యాంకుల్లో తెచ్చిన పెట్టుబడి తీరక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని గత ప్రభుత్వం రైతులకు లక్ష ఋణమాపి చేయలేదని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఋణమాపి వెంటనే చేసి రైతులను ఆదుకోవాలని,వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా రైతు సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్య వీరభద్రం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ రైతు సంఘం జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబ రావు చల్లా నారాయణ యాస ప్రభాకర్ రావు యాస వెంకయ్య యాస వెంకటేశ్వర్లు పాపిట్ల ప్రసాదు యాస తిలక్ డివైఎఫ్ఐ నాయకులు వేముల సాంబశివరావు కే గిరిబాబు రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్ల స్థానిక రైతులు పాల్గొన్నారు.

# టిడిపి,టిఆర్ఎస్ పార్టీకి మద్దతివ్వడం హాస్యాస్పదం అసంభవం

## -టిఎన్టియుసి ఆర్గనైజేషన్ సెక్రటరీ, -వాసిరెడ్డి భాస్కరరావు ఖండన




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
ఏప్రిల్ 12 ఖమ్మం నగరం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ వాసిరెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ కొన్ని కొన్ని మండలాల్లో టిడిపి నాయకులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామ నాగే శ్వరరావుకి మద్దతు తెలుపుతూ ప్రకటన ఇవ్వడం హాస్యాస్పదం అని అన్నారు నామ గొప్ప నాయకుడు ఖమ్మం ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి నా అభిమాన నాయకుడు కూడా కానీ వారు పట్టిన జెండాకు మేము మద్దతు ఇవ్వం తెలుగు రాష్ట్ర ల్లో కొన్ని ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ప్రతిపక్షంగా పనిచేసిన సీనియర్ జాతీయ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ని తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ నోటికి వచ్చినట్లు మాట్లాడటం సమంజసం కాదు అన్నారు ఇలా కారు కూతలు కూసే కారు బేజారు అయిందని గత అసెంబ్లీ ఎన్నికల్లో మా సత్తా ఎందో చవిచూశారని అన్నారు అహంకారం తగ్గించుకొక నోరు అదుపులో పెట్టుకోకపోతే రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడ గెలవకుండా టిడిపి కార్యకర్తలందరూ కాంగ్రెస్ తో కలిసి పనిచేసి తగిన బుద్ధి చెప్పడం తప్పదన్నారు. మా పార్టీని భూస్థాపితం చేస్తానని ప్రలోభాలు పలికిన కేసీఆర్ ఖబర్దార్ కాసుకొండి నీ పార్టీని నిన్నూ కాలగర్భంలో కలిసే విధంగా కంకణం కట్టుకుని పని చేస్తామని హెచ్చరించారు.

# సెర్ప్ ఉద్యోగుల సమస్యల పరిస్కారం కోసం కృషి చేస్తా

## -అధ్యక్షులు జంగం లక్ష్మణ్ రావు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
ఏప్రిల్ 12 ఖమ్మం నగరం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) (Regd No. 227/2010) ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఖమ్మం టౌన్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో (ఎల్3) అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల ఉద్యోగుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో సభ్యులు అధ్య క్షులు జంగం లక్ష్మణరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా సురేంద్రబాబు ప్రధాన కార్యదర్శి రాయల తిరుమలరావు, కోశాధికారి మామిళ్ళ శ్రీనివాస రావు ఉపాధ్యక్షులు పాలడుగు హరి నారాయణ, కందుకూరి శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శిలు వల్లూరి కల్పన, బట్టు నాగపుల్లారావు, మహిళా ప్రతినిధులు ప్రతాపనేని శారద, గుగ్గిళ్ళ అశోక్ రాణి, ప్రచార కార్యదర్శి మాదాసు వెంకటరామారావు, లీగల అడ్వైజర్ పిడమర్తి వెంకటేశ్వర్లు, సమన్వయకర్త - ఇనపనూరి సత్య వర్ధన్ రాజు, గౌరవ సలహాదారులు బీరవల్లి రాంబాబు, అధ్యక్షులు జంగం లక్ష్మణరావు మాట్లాడుతూ మా



యూనియన్ పాలక కార్య వర్గ సభ్యుల సహకారంతో జిల్లా రాష్ట్ర స్థాయి అధికారుల తో మాట్లాడి పెండింగ్ లో ఉన్న టువంటి సెర్ప్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

వాటితో పాటు గ్రామీణ పేదరిక నిర్ములనా సంస్థ (సెర్ప్)లోని అన్ని క్యాడర్ల ఉద్యోగ సంఘాల వారితో చర్చించి జిల్లా స్థాయిలో ఐక్యంగా ఉండే బలమైన జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) ఏర్పాటు లో కీలక పాత్ర పోషిస్తానని, సెర్ప్ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ లో కూడా ఖమ్మం జిల్లాకు మంచి గుర్తిపు తెస్తామని అలాగే తెలంగాణా గెజిటెడ్ (టిజిఓ), నాన్ గెజిటెడ్ (టిఎన్ జిఓ ) ఉద్యోగ సంఘాల సపోర్ట్ తో నేటికీ పెండింగ్ లో ఉన్న ఐఆర్ సాదించేదుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మసీదులు వద్ద నామ ప్రచారం










**సూర్య (మేజర్ న్యూస్)..**
బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్థానిక మైనార్టీ నాయకులతో కలిసి ఖమ్మం నగరంలోని శుక్రవారపుపేట, బీకే బజార్ లోని మసీదుల వద్ద శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓట్లు అభ్యర్థించారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓట్లు వేసి గెలిపించాలని, పార్లమెంట్ లో ముస్లిం ల సమస్యలపై మరింతగా గళం విప్పుతానని ఈ సందర్భంగా అన్నారు. ఈ సారి కూడా మీరే రావాలి.. మీరే కావాలని, మీకే ఓటు వేసి గెలిపించు కుంటామని ముస్లిం మైనారిటీ సోదరులు స్పష్టం చేశారు. నామ ప్రతి ఒక్క ముస్లిం సోదరుడిని ఆలింగనం చేసుకొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మైనార్టీ నాయకులు తాజుద్దీన్, ఫిరోజ్, ఫారూఖ్ హుస్సేన్, ఇజాద్,తౌశిఫ్, అప్సర్, బాబీ, మసీదు ఇమామ్ రెహ్మాన్, పార్టీ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
రానున్న పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పలు గ్రామాల్లో గొడవల నేపథ్యాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం పోలీసులు భారీ ఎత్తున కవాతు నిర్వహించారు. మండలంలోని గోవింద్రాల, బర్లగూడెం, ముచ్చర్ల, జాస్తిపల్లి, పండితాపురం గ్రామాల్లో పోలీసులు, సిఐఎస్ఎఫ్, పారా మిలిటరీ బలగాలు ఈ కవాతులో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కారేపల్లి సర్కిల్ సిఐ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి ఈ కవాతు నిర్వహించామని తెలిపారు. గ్రామాల్లో గొడవలు చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ సీనియర్ కార్యకర్త మృతి

**- నివాళులర్పించిన జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు లోని అవేర్ కాలనీకి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు లంజపల్లి వీరస్వామి(70) అనారోగ్యంతో గురువారం ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతుడికి భార్య ,ఒక కుమార్తె ఉన్నారు. నివాళు లర్పించిన వారిలో సిపిఐ స్థానిక నాయకులు పాల్వాయి యోబు, నారపొంగు యాకూబ్, ప్రసాద్, జేమ్స్ , భాస్కర్ ,మల్లేష్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ నుంచి వైరా రిజర్వాయర్ అనుసంధానం లింక్ కెనాల్ నేరుగా చేయాలి

**-గోపాల్ పేట వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాలువ లింక్ చేసి బ్యాకు వాటర్ పది కిలోమీటర్ల దూరంలో వైరా రిజర్వాయర్‌కు మరలించే ప్రతిపాదన విరమించుకోవాలి**

**-తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**వైరాసూర్యమేజర్ న్యూస్::**
సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు నుంచి వైరా రిజర్వాయర్ అనుసంధానం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.శుక్రవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన రైతు సంఘం విస్తృత సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ అనుసంధానం లింక్ కెనాల్ కు రాష్ట్ర మంత్రులు మార్చి 13 వైరా రిజర్వాయర్ వద్ద శంకుస్థాపన చేశారు అని ఇప్పుడు అలా కాకుండా జూలూరుపాడు మండలం వినోబా నగర్ నుంచి ఏన్కూరు మండలం హిమామనగర్ పైనుంచి ఏన్కూరు రేపల్లె వాడ మధ్య నుంచి నాగార్జునసాగర్ ఎడమ కాలువ గోపాల్ పేట వద్ద లింక్ చేసి బ్యాకు వాటర్ వైరా రిజర్వాయర్ కు మరలించే ప్రతిపాదన అధికారులు చెబుతున్నారు అని అలాకాకుండా పాపకోల్లు రెవెన్యూ గుట్టల దగ్గర నుంచి ఏన్కూరు మండలం రాజలింగాల సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ లింక్ చేయడం ద్వారా వైరా రిజర్వాయర్ కు నేరుగా సీతారామ ప్రాజెక్ట్ నీరు విడుదల చేసే అవకాశం ఉందని శంకుస్థాపన రోజు వైరా రిజర్వాయర్ అనుసంధానం సర్వే కి ఆదేశించారు అని రాజలింగాల సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ లింక్ చేయడం ద్వారా కొణిజర్ల మండలం, ఏన్కూరు మండలం లో కూడా సాగర్ ఆయకట్టు కు సాగునీరు అందించే అవకాశాలు ఉంటాయని అన్నారు, సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు వైరా రిజర్వాయర్ శాశ్వతంగా ఉపయోగపడే విధంగా నిర్మించాలి అని డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, సిఐటియు జిల్లా నాయకులు సుంకర సుధాకర్ రైతు సంఘం నాయకులు హరి వెంకటేశ్వరరావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి నర్సయ్య, పైడిపల్లి సాంబశివరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు,తోట కృష్ణవేణి,చిత్తూరు నాగరాజు, కామినేని రవి, దేశభక్తిని నరిసింహారావు, మచ్చా కృష్ణమూర్తి,వడ్లమూడి మధు యనమద్ది రామకృష్ణ, మల్లెంపాటి ప్రసాద్ పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పగడాల భరత్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం




**ఖమ్మం సూర్య ప్రతినిధి**
సిపిఐ నాయకుడు పగడాల మల్లేష్ కుమారుడు పగడాల భరత్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న పువ్వాడ ఫోన్ ద్వారా పరామర్శించారు. భరత్ మృతి బాధాకరమని అన్నారు. మల్లేష్ ను మాజీ మంత్రి పిఏ రవి కిరణ్, మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ సుడా చైర్మన్ విజయ్ కుమార్, బిఆర్ యస్ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు తదితరులు పరామర్శించి ఓదార్చారు.

## చెరుకూరి నాగమ్మ పార్థివ దేహాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు మున్సిపాలిటీ 16వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు చెరుకూరి వీరేందర్ నానమ్మ చెరుకూరి నాగమ్మ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు వారి స్వగృహానికి వెళ్లి చెరుకూరి నాగమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ప్రకటించారు.

## ఇండ్ల స్థలాల కోసం ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన పాత్రికేయ బృందం



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్)- ప్రభుత్వానికి సమాజానికి వారధి లాగా పని చేస్తూ కత్తి మీది సాము లాంటి పాత్రికేయ వృత్తిని చేస్తున్న పాత్రికేయులు శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్యను కలిసి తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఇండ్లు నిర్మించేందుకు తగిన ఆర్థిక సహాయం చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం రాజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యపరిచేందుకు ఎలాంటి జీతభత్యాలు ఆర్థిక సహాయం లేని పాత్రికేయ వృత్తిని చేస్తున్న పాత్రికేయులకు గత బారాస ప్రభుత్వం ఖమ్మం బిఆర్ఎస్ ఆవిర్భావ సభలోఇళ్ల స్థలాలు ఇస్తామని ఇల్లు నిర్మించి ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించి మంత్రి అజయ్ కుమార్ కు ఆదేశాలు ఇచ్చి ఆబాసు పాలయ్యారని వారు తెలిపారు. గత ఎమ్మెల్యే అదిగో ఇదిగో అంటూ ఐదు సంవత్సరాలు గడిపారని ఇవ్వకుండానే పబ్బం గడుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటని కాదనే స్వభావం లేని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలోనైనా ఇళ్ల స్థలాలు ఇస్తారనే ఆశాభవాన్ని పాత్రికేయులు వ్యక్తం చేశారు. పాత్రికేయుల మాటను ఆలకించి స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య సానుకూలంగా స్పందించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు.



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రంలో గల ఆటవిశాఖ కార్యాలయం ఎదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ముత్తాపురం గ్రామానికి చెందిన గుంపిడి ఎర్రయ్య ఫారెస్ట్ కార్యాలయంలో పని నిమిత్తం వెలుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఎర్రయ్య తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108వాహనంలో స్తానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ఏరియా హాస్పిటల్ కు తరలించారు. ఎస్ఐ రితీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మొబైల్ షాప్ లో మంటలు

### - ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తెచ్చిన పోలీసు, ఫైర్ సిబ్బంది.





పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) - పాల్వంచ పట్టణ పరిధిలోని అంబేద్కర్‌సెంటర్లో నేషనల్ హైవేలో ఉన్న మొబైల్‌షాప్‌లో మంటలు వ్యాపించి చుట్టుపక్కల ఉన్న 4 షాపులకు వ్యాపించడంతో ఫైర్ సిబ్బంది కేటీపీఎస్ నుండి విపత్తు సంస్థ ఆధ్వర్యంలో 2 ఫైర్ ఇంజన్లు అంబేద్కర్ సెంటర్లోని తగలబడుతున్న మొబైల్ షాపును నీళ్లు కొట్టి అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ను రెండవ వైపుకు మళ్ళించారు. మంటలను అదుపులోకి తేవడంలో పాల్వంచ పట్టణ ఎస్సై, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాధులను కూల్చివేసిన వ్యక్తిపై కలెక్టర్‌కు ఫిర్యాదు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - స్థానిక మూడో వార్డు కొత్త బస్ డిపో వెనకాల గల క్రైస్తవ సమాధులను కూల్చివేసిన వ్యక్తిపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కు క్రైస్తవ సంఘ సభ్యులు ఫిర్యాదు చేశారు. గత 120 సంవత్సరాలుగా ఇల్లందు పట్టణంలో క్రైస్తవులము నివసిస్తున్నామని, ఆనాటి నుండి తమకు సంబంధించిన వారు చనిపోతే ఇక్కడ సమాధులను నిర్మించుకుందామని, ఎలాంటి సమాచారం లేకుండా ఇల్లందు గ్రామానికి చెందిన సలీం అనే వ్యక్తి పదవ తేదీ నా జెసిబి లతో కూల్చివేశాడని వారు జిల్లా కలెక్టర్కు తెలిపారు. ఈ విషయమై స్థానిక తాసిల్దార్ కు పోలీసులకు తెలియజేశామని వారు పేర్కొన్నారు. కాబట్టి సమాధులను కూల్చివేసిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని న్యాయం జరిపించవలసిందిగా వారు కోరారు.

## మళ్లీ సొంత గూటికి చేరుకున్న కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, శ్రీనివాస్





కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్రయూస్) కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆధ్వర్యంలో కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, మాచర్ల శ్రీనివాస్ మళ్లీ సొంత పార్టీకి చేరుకోవడం జరిగినది. శుక్రవారం సిపిఐ పార్టీ ఆఫీస్ శేషగిరి భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ వార్డు ప్రజల కోరిక మేరకు మరియు వార్డు అభివృద్ధి కొరకు మరల సొంత పార్టీకి చేరుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ ఎలక్షన్ దృష్ట్యా భద్రతా చర్యలు కట్టుదిట్టం

### -గుండాల సీఐ రవీందర్.

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - మే నెలలో పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా ఎటువంటి అవాంఛనియ సంఘటనలు జరుగకుండా గట్టి భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అని ప్రజలు తమ ఓటు హక్కును ఎటువంటి భయ భ్రంతులకు గురి కాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని గుండాల సీఐ రవీందర్ సూచించారు. శుక్రవారం గుండాల ఇల్లందు, గుండాల మణుగూరు రహదారులలోని ప్రత్యేక పోలీసు బలగాలతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పోలీస్ బలగాలతో ప్రత్యేక గస్తీ నిర్వహించి ఎన్నికలు సజావుగా సాగే విధంగా అన్ని రకమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు భయాందోళనలకు గురి కావద్దని సూచించారు. ఓటు అనేది రాజ్యాంగం కల్పించన హక్కు అని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికలలో మాదిరి రాబోవు పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా పోలింగ్ శాతం పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు ముదిగొండలో విద్యుత్ అంతరాయం



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-** ముదిగొండ మండలంలోని ముదిగొండలో 33/11 కెవి ముదిగొండ సబ్ స్టేషన్ లోని 11 కె.వి ఇండస్ట్రియల్ ఫీడర్ 1 మరియు 11కె.వి ఇండస్ట్రియల్ ఫీడర్ 2 లో ని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి! శనివారం అనగా 13.04.2024 రోజున లైన్ల మరమ్మతులు మరియు లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం నిర్వహించ నున్నందన ఉదయం 7.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ముదిగొండ మండలం విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాస్ రావు తెలియజేశారు.

## నేడు పలు సబ్ స్టేషన్ లలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం వన్ టౌన్ సెక్షన్ పరిధిలోని 33/11కెవి దానవాయి గూడెం సబ్ స్టేషన్ లో వాటర్ వర్క్స్,ట్రీ కటింగ్ కారణం గా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ వన్ టౌన్ ఏఈ మౌనిక తెలిపారు. విద్యుత్ నిలిపివేయు ఏరియాలు సారధి నగర్,వెంకటేశ్వర నగర్, పద్మావతి నగర్,జూబ్లీ స్కూల్,జూబ్లీ క్లబ్ రోడ్డు,షిప్ హౌస్ లైన్లు, బైపాస్ రోడ్డు,గణేష్ నగర్ బోర్డ్,మేకల నారాయణ బోర్డ్,కామంచికల్, దారేడు ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

**రామాలయం ఫీడర్ లో...**

రామాలయం ఫీడర్ నందు విద్యుత్ లైన్ల మరమ్మతు కారణం గా ఉదయం 8 గంటకు నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఆపరేషన్ టౌన్ 5 ఏఈ జె.ప్రభాకర్ రావు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ఏరియాలు కమాన్ బజార్,కస్బా బజార్,వల్లలా వారి వీధి, షాధిఖన ఏరియా,రైల్వే స్టేషన్ రోడ్డు,బొమ్మన సెంటర్,శాంతి లాడ్జ్,వినోద ధియేటర్ ఏరియా,ఓల్డ్ మున్సిపల్ ఏరియా,ఖిలా,శుక్రారు పేట,బ్రాహ్మణ బజార్,రిక్కాబ్ బజార్,చర్చ్ కాంపౌండ్,రామకృష్ణ నగర్,సుగ్గాలవారి తోట,మేధర్ బజార్,అమ్మ భవాని గుడి రోడ్డు లలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

**సబ్ స్టేషన్స్ మయింటెన్స్ తో....**

దానవాయి గూడెం సబ్ స్టేషన్ మయింటెనెన్స్ కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు రఘునాథ పాలెం మండలం విద్యుత్ శాఖ ఏఈ ఎ. ఇందిరా తెలిపారు. విద్యుత్ నిలిపివేయు ఏరియాలు దానవాయి గూడెం,కామంచికల్,పట్వారీ గూడెం,పడమటి తాండ,జాన్ బాద్ తండా,రెడ్యా తండా విద్యుత్ వినియోగాదారులు అంతరాయనికి సహకరించాలని కోరారు.అదేవిధంగా సబ్ స్టేషన్ మయింటెనెన్స్ కారణంగా టౌన్ టూ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రకాష్ నగర్,మమత,ఎన్ఎస్ పి సబ్ స్టేషన్ లలో విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## 48 గంటల్లో ఇజ్రాయిల్‌పై దాడి చేయబోతున్న ఇరాన్..

సిరియా డమాస్కస్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడి చేయడం మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలకు కారణమైంది. సిరియాలోని ఇరాన్ ఎంబసీపై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, ఖుద్ ఫోర్స్‌కి చెందిన టాప్ కమాండర్, మరో ఆరుగురు కీలక అధికారులు మరణించడం ఇరాన్ కోపానికి కారణమైంది.తాము ఇజ్రాయిల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ స్పష్టం చేశారు. తెగబడుతుందనే వార్తలు వినిపిస్తున్నాయి.

# ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న బిజెపి...

### -వ్యకాస జిల్లా కార్యదర్శి పొన్నం....





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు.మండలంలోని కాచిరాజు గూడెం,యం. వెంకటాయపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు.ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పని ప్రదేశం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని,ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశాల్లో టెంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నద్ర ప్రసాద్ సంఘం జిల్లా నాయకులు పొన్నెకంటి సంగయ్య,మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,మండల నాయకులు కారుమంచి గురవయ్య,పొన్నం భాస్కర్,యల్ది మదనమ్మ, రైతు సంఘం మండల నాయకులు పొన్నం వెంకటరమణ,అద్దంకి తిరుమలయ్య,చావా నాగేశ్వరరావు,పొన్నం మురళి,జక్కంపూడి నాగేశ్వరరావు,కుసూ సంజీవరెడ్డి,అద్దంకి యాలాద్రి,రామనాథం, పద్మ, భాగ్యమ్మ,న్యూ డేమోక్రసీ మండల నాయకులు ఈర్ల అప్పారావు ,కాంగ్రెస్ నాయకులు గడ్డం నాగేశ్వరరావు,కూసూ నాగిరెడ్డి,నాగమణి, వెంకటమ్మ,మల్లయ్య,ఫీల్డ్ అసిస్టెంట్లు శోభారాణి,ధనలక్ష్మి పాల్గొన్నారు.

# సీతా రాముల కళ్యాణంను ఘనంగా నిర్వహించాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని మంగాపురం తండా లో శ్రీ సీతారాముల కళ్యాణం ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటి ఏకగ్రీవంగా తీర్మానించింది. రామాలయంలో శుక్రవారం ఆలయ కమిటి ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ... రామాలయంలో శ్రీరాములోరి కళ్యానం ను కనివిని ఎరగనీ రీతిలో ఉత్సవం నిర్వహించాలని అన్నారు.భక్తులకు అన్నదాన కార్యక్రమం ను చేపట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం అమోదించారు. కళ్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించాలని తీర్మానం చేశారు. రాజకీయాలకు అతీతంగా కళ్యాణం ఉత్సవం ను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ భూక్యా సుధాకర్, తేజావత్ కోటేశ్వరరావు,



నాగరాజు,రామచంద్ర, భూక్య నాగేశ్వరరావు భూక్య సీత,చీనా, రామారావు,నరసింహారావు, గోబ్రియా,తేజావత్ వెంకటేశ్వర్లు,తేజవత్ గిరిబాబు,రమణ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు వెళ్తున్నారా.. అయితే మీకే ఈ అలర్ట్.. రాత్రి 8.30 గంటల తర్వాత..!

**సూర్య మేజర్ న్యూస్**

రెండేళ్ల క్రితం యాదగిరిగుట్ట పునర్నిర్మాణం తర్వాత ఆలయాన్ని సందర్శించే భక్తుల సంఖ్య పెరిగింది. వారాంతాల్లో 10 వేల మంది ఆలయాన్ని సందర్శిస్తుండగా, కేవలం బస్సుల ద్వారానే ఈ సంఖ్య 30 వేలకు చేరుకుంటుంది.యాదగిరిగుట్ట డిపో నుంచి రోజూ 101 బస్సులు బయలుదేరుతుండగా, యాదగిరిగుట్ట కు వచ్చే భక్తులు వందలాది బస్సుల ద్వారా రాకపోకలు కొనసాగిస్తున్నారు. అయితే రాత్రి 8.30 గంటల తర్వాత యాదగిరిగుట్ట నుంచి ఎన్ హెచ్ ప్రధాన రహదారి 65 మీదుగా బస్సులు నడపలేని పరిస్థితి నెలకొంది.నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ నుంచి యాదగిరిగుట్టకు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు బస్సు సర్వీసులు నడుస్తుండగా, రాత్రి 8.30 తర్వాత భువనగిరి నుంచి సర్వీసులు లేవు. గత పదేళ్లుగా ఇదే సమస్యగా ఉంది. రాత్రి 8.30 గంటల తర్వాత జిల్లాలకు బస్సు సర్వీసులు లేకపోవడంతో ఆలస్యంగా వచ్చే భక్తులు ప్రత్యామ్నాయ రవాణాను వెతుక్కోవాల్సి వస్తోంది. భువనగిరిలో చివరి బస్సుకు ఎక్కువ మంది ప్రయాణికులు లేకపోవడంతో మరో బస్సును నడపడం లేదని అధికారులు చెబుతున్నారని, ప్రతి అరగంటకు బస్సు సర్వీసులు అందిస్తున్నామని, రాత్రి 10 గంటల వరకు బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.రాత్రి 8.30 గంటల తర్వాత



బస్సు సర్వీసులు లేకపోవడంతో నల్లగొండ నుంచి వచ్చే భక్తులు ఆటోలు లేదా ఇతర రవాణా మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోంది. అయితే, కొందరు బస్సులో మాత్రమే ప్రయాణిస్తూ హైదరాబాద్ లోని ఎల్బీనగర్ కు వెళ్లి అక్కడి నుంచి నల్లగొండకు బస్సులో వెళ్తుంటారు. పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకుని రాత్రి 10 గంటల వరకు బస్సు సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుతున్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణం తర్వాత ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటామన్నారు.